

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 8, ఆగష్టు 2025

4 పేజీలు








# పూర్ణాహుతితో తిరుమలలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

తిరుమల,ఆగస్టు 07,మనం న్యూస్:తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రావణమాసంలో ప్రతి ఏటా మూడురోజులపాటు నిర్వహించబడే పవిత్రోత్సవాలు గురువారంనాడు పవిత్ర పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి.తొలి రెండురోజుల్లాగానే గురువారం ఉదయం కూడా యాగశాలలో ఋత్వికులు హోమాలను నిర్వహించారు. తరువాత ఉదయం 9 గంటల నుండి 11 గంటల నడుమ ఉత్సవమూర్తులకు వరుసగా గోక్షీరము, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపుతో అభిషేకించి చివరగా చందన పూతను పూశారు. ధూపదీప హారతులు నివేదించారు. దీనితో స్నపన తిరుమంజన కార్యక్రమం శాస్త్రోక్తంగా ముగిసింది.కాగా గురువారం మధ్యాహ్నం 1 గంటకు విశేష సమర్పణ, 4 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఇక రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీమలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవిలతో కూడి విమాన ప్రదక్షిణంగా వెళ్ళి ఆలయ ప్రవేశం చేయడంతో పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి.ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె. శ్యామల రావు, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం పేష్కార్ రామ కృష్ణ, తదితర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అందమైన ఈ.. బాల్యం .. చెక్కితేనే శిల్పాలు సానపడితేనే వజ్రాలు

**డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి. (ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చెన్నై)**




మదనపల్లి ఆగస్టు 7 మనం న్యూస్: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ను సందర్శించారు ఈ సందర్భంగా పిల్లలతో మమేకమై మేడమ్ మాట్లాడుతూ బాల్యం చాలా అమూల్యమైనదని మొక్కై వంగనిది మానై వంగదని కావున మీరందరూ మంచి అలవాట్లతో సత్ ప్రవర్తనతో సుగుణగణాలతో అందమైన ఆదర్శవంతమైన భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఏ పని చేసినా ఏకాగ్రతతో చేస్తే సత్ఫలితాలనుస్తాయని. ఇప్పటికీ కూడా నేను ప్రతి గురు పౌర్ణమి నాడు మా గురువులందరికీ గురు బ్రహ్మ గురు విష్ణు గురు సాక్షాత్ పరబ్రహ్మ శ్లోకాన్ని పటిస్తూ మా గురువులకు సందేశాన్ని పంపించి వారి ద్వారా ఆశీర్వాదాలు తీసుకుంటున్నానని ఈ రోజు ఈ స్థాయికి రావడానికి మా గురువులే నాకు కారణమని మీరు కూడా మీ గురువులను ప్రేమించండి పూజించండి ఆరాధించండి మంచి విషయాలు నేర్చుకుని ఎదగండి అని సందేశం ఇచ్చారు. సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ 23 సంవత్స రాలుగా మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిరాధారణకు గురైన పిల్లల కోసం వృద్ధులు మహిళలు మరియు బడి బయట పిల్లల కోసం పనిచేస్తున్నదని కేవలం దాతల సహాయ సహకారాలతో ఈ సంస్థ ముందుకు సాగుతోందని.. మీలాంటి విశిష్టమైన అతిథులు మా సంస్థ కు రావడం మాకు ఎంతో సంతోషదాయకం మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను మీ ద్వారా మరింత మందికి చేరవేసి సంస్థ సర్వముఖాభివృద్ధికి తోడ్పడగలరని విన్నవించారు. సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పై ఉన్న చిన్న చూపు వివక్షతను రూపుమాపి సగౌరవంగా సగర్వంగా సమాజంలో తిరగడానికి మీలాంటి వాళ్లే ఆదర్శమని మా సంస్థకు రావడం మాకు మా పిల్లలకు ఎంతో స్ఫూర్తిదా యకమని అన్నారు తదుపరి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎంపీ ఆనందన్ గారు మరియు కోశాధికారి గిరిజమ్మాల్ గారి చేతుల మీదుగా డాక్టర్ చాముండేశ్వరి మేడం గారికి దుశ్యాలువ తో సత్కరించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాపిక ను బహుకరించారు.. ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం మరియు బోధ నేతర సిబ్బంది ఆనందాశ్రమం వృద్ధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విడండి విలువైన జీవితాన్ని ఆస్వాదించండి

**డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్**







ఎస్ఆర్ పురం ఆగస్టు 07 మనం న్యూస్... మత్తు పదార్థాలు వీడండి విలువైన జీవితాన్ని ఆస్వాదించండి డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట దళితవాడలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగిరి డిఎస్పిఎస్ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యార్థులు చదువుకున్న యువత బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని తెలిపారు గ్రామాల్లో యువత విద్యార్థులు కళాశాల విద్యార్థులు గంజాయి ,సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు గ్రామాల్లో గొడవలు అల్లర్లు రౌడీయిజం దాదాగిరి చేసేవారు పై వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అలాగే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుందని తెలిపారు అనంతరం ఎస్సై సుమన్ మాట్లాడుతూ ప్రతి మగాడు ఇంట్లో తల్లి తండ్రి చెల్లి అక్క భార్య,అందరినీ బాగా చూసుకోవాలని వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని అప్పుడే మన పుట్టుకకు విలువ ఉంటుందని యువతకు సలహాలు సూచనలు ఇచ్చారు..అనంతరం కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన కుమార్తె రేవతి కుమారుడు తిరుమలయ్య వీరిద్దరికీ ఒక ఇంట్లో కానిస్టేబుల్ గా ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయం వారి అక్క తమ్ముడు ను డీఎస్పీ ఎస్సై ఘనంగా సన్మానించి సత్కరించారు అలాగే గ్రూప్ వన్ గ్రూప్ టు వంటి పరీక్షలకు చదువుతున్న వారికి కాంపిటీషన్ బుక్స్ మెటీరియల్స్ యువతకు డిఎస్పి అందించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మేఘనాథం,పోలీసులు బాల వజ్రవేలు హరి ప్రసాద్ చాముండేశ్వరి బాలాంబిక సర్పంచి డిల్లయ్య,తదితరులు పాల్గొన్నారు..

## బిసిల జోలికొస్తే ప్రతిగటిస్తాం: మేయర్ డాక్టర్ శిరీష

**రమేష్‌యాదవ్‌పై దాడికి నిరసనగా తిరుపతి లో ఆందోళనలు**

**జ్యోతీరావు పూలే విగ్రహానికి నేతల నివాళులు**

**బీసీల ఓట్లుతో గెలిచి.. బీసీలపైనే దాడులా..?**

**బిసిలతో పెట్టుకుంటే కూటమి ప్రభుత్వం కూలిపోవడం ఖాయం**




తిరుపతి ఆగస్టు 7మనం న్యూస్: కూటమి ప్రభుత్వం బీసీల జోలికి వచ్చిన,బీసీలపై దాడులు చేస్తే బీసీ అందరం ఏకమై ప్రతిఘటిస్తామని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు.పులివెందుల జడ్పిటిసి బై ఎలక్షన్స్ ప్రచారం కోసం వెళ్లిన వైఎస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు.ఈ సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీలోని బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ నేతలందరూ పూలమాలవేసి నివాళు లుఅర్పించారు.అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ పులివెందులలో జడ్పిటిసి కి జరుగుతున్న ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన వైఎస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్ పై తెలుగుదేశం గుండాల చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాని ఆమె అన్నారు.ఇలాంటివి తిరిగి బీసీలపై జరిగితే బీసీలు అందరూ ఏకమై కూటమి ప్రభుత్వంపై ప్రతిఘటిస్తామని ఆమె హెచ్చరించారు. దాడులను తక్షణం ముఖ్యమంత్రి కలగజేసుకుని ఆపాలన్నారు.ప్రజాస్వామ్య దేశంలో అన్ని రాజకీయ పార్టీలు తమ తమ పార్టీల గెలుపు కోసం శాంతియుతంగా ప్రచారం చేసుకోవచ్చన్నారు.ఇలా గూండా గిరి,దాడులు చేయటమేమిటని ఆమె ప్రశ్నించారు. ఆ గ్రామస్తులు వచ్చి దాడులు చేసే తెలుగుదేశం గుండాలపై ప్రతిఘటించకుండా ఉంటే రమేష్ యాదవ్ ను చంపేవారు కదా అని అన్నారు.ఇకనుంచి బీసీలపై ఎవరు దాడులు చేసిన బీసీల అందరం ఏకమై ప్రతిఘటిస్తామని మేయర్ శిరీష అన్నారు.తిరుపతి నగరంలో బీసీ నేతలు గర్జించారు.ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై పులివెందులలో టీడీపీ నేతలు దాడులు చేయడాన్ని ముక్త కంఠంతో ఖండించారు.వైఎస్సార్ సిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు చిన్న యాదవ్ మాట్లాడుతూ బీసీల జోలికి వస్తే ఖబడ్దార్ చంద్రబాబు.. అంటూ హెచ్చరించారు.బీసీ ఓట్లతో గెలిచి.. బీసీలపైనే అమానుషంగా దాడులకు తెగబడతారా..? ఇలాగే దాడులు చేస్తుంటే కూటమి ప్రభుత్వం కూలిపోవడం ఖాయం. అని చిన్న యాదవ్ హెచ్చరించారు.రక్తానికి రక్తం..మదాడులకు.. ప్రతిదాడులు.. తప్పక జరుగుతాయి.కొంత సమయం పట్టవచ్చు ఏయో గానీ.ఎవ్వరు ఏమి చేశారో.వారికి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడానికి సిద్ధంగానే వున్నాం.అని అన్నారు.అంటూ తిరుపతి జిల్లా బీసీ సెల్ నాయకులు స్పష్టం చేశారు. బీసీలపై ఈ ప్రభుత్వం చేస్తున్న దాడులు, చూపుతున్న పక్షపాతంపై ఘాటుగా స్పందించారు.గత ప్రభుత్వంలో బీసీలకు చేసిన మంచి.. ఈ ప్రభుత్వం చేస్తున్న అ ం ా చ ్ క ా ల న ం ఎత్తిచూపారు.ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడిచేసిన టీడీపీ నేతలను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.చట్ట సభల్లో తమ వాణిని వినిపించే ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ కల్పించలేని పోలీసులను చూస్తుంటే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని చెప్పక తప్పదన్నారు. పరిపాలన చేతకాక రాక్షసత్వంతో, బీసీలపై దాడులకు తెగబడుతున్న ఈ ప్రభుత్వంను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై కర్రలు,ఇనుప రాడ్లతో దాడులు చేసి తల పగలగొడుతుంటే అక్కడే వున్న పోలీసులపై ఎన్నికల కమీషన్ తక్షణం చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరారు.ఈ విషయంపై గవర్నర్ స్పందించి ప్రభుత్వ తీరుపట్ల విచారణ చేయాలన్నారు.ప్రజాప్రతినిధులపై దాడులు జరుగుతుంటే సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వంలోని ఢిల్లీ పెద్దలు కూడా గమనించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసనలో రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ చిలమంద మునిక్రిష్ణ, తిరుపతి జిల్లా బీసీ నేతలు వాసుదేవ యాదవ్,చెంచుమోహన్ యాదవ్, కార్పోరేటర్ వెంకటేష్,ఉమాపతి, చంద్రగిరి వైఎస్ యంపిపి,బొజ్జా వెంకటరత్నం,బిసి సెల్ అధ్యక్షులు శంకర్ యాదవ్,చెంగ్ర లాయులు,తులసి యాదవ్,తుంటి సుధాయాదవ్, బాలసుబ్రహ్మణ్యం,జోగి మోహన్,కోటి,రాజా, నాగభూషణమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం

**ఏర్పాట్లన్నీ సర్వం సిద్ధం**

**ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి**






తిరుచానూరు, ఆగస్టు 07 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతంను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి తెలిపారు. ప్రతియేటా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఇందుకు కావాల్సిన ఏర్పాట్లన్నీ సర్వం సిద్ధమయ్యాయన్నారు. అమ్మవారి ఆలయం, ఆస్థాన మండపం, నాలుగు మాడా వీధులను రంగవల్లులు, విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దామన్నారు. వరలక్ష్మి వ్రతం జరిగే ఆస్థాన మండపాన్ని వివిధ పుష్పాలతో ముస్తాబు చేసి ప్రత్యేకంగా అష్టలక్ష్మి సెట్టింగ్ ను ఏర్పాటు చేశామన్నారు. వరలక్ష్మి వ్రతంకు సంబంధించి ఈ ఏడాది 500 టిక్కెట్లు ఆన్లైన్, ఆఫ్లైన్, అధికారుల కోటా కింద కేటాయించారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయంలోని ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశామన్నారు. వరలక్ష్మి వ్రతం రోజున సుమారు 30వేలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక క్యూలైన్లతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి చర్యలు చేపట్టమన్నారు. ఉదయం 8 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథోత్సవం జరుగుతుందని, దీనికి కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తి చేశామన్నారు.




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్:జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని భాస్కర్ పేట నందు చేనేత కార్మికులు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు,చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు 200యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల కష్టాలను అర్థం చేసుకొని చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇక అదే విధంగా చేనేత కార్మికులకు పూర్తిగా జీఎస్టీని కూటమి ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడంపై కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనకు నిదర్శనం అని అన్నారు,ఇంత మంచి పథకాలతో చేనేత కార్మికులను అభివృద్ధి చేస్తూ ఆదుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, కాసరం రమేష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## భూమన కుటుంబం అలజడులు సృష్టిస్తున్నారు

**నరసింహయాదవ్, యాదవ కార్పొరేషన్ చైర్మన్**

పోలీసులు వాడే లాఠీతో అతి దారుణంగా యువకుడిని కొట్టాడుతిరుపతి పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరంపవన్ ను బలవంతంగా కొట్టి మరో వీడియో రికార్డ్ చేశారుటిడిపి నేత మహేష్ యాదవ్ పై ఈస్టు పోలీస్టేషన్ లో వైసిపి నేతలు ఫిర్యాదు చేయడం కరెక్ట్ కాదు దళిత యువకుడిని కొట్టిన వీడియోను మహేష్ యాదవ్ బయటపెట్టారుతిరుపతిలో భూమన కుటుంబం అలజడులు సృష్టిస్తున్నారు పవన్ ని ఇప్పటికీ అనిల్ రెడ్డి బంధించి ఉంచాడన్న అనుమానం ఉందిభూమన అభినయరెడ్డి పోలీస్టేషన్లకు వెళ్ళి సెటిల్మెంట్లు చేస్తున్నారుటిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడుపై భూమన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నానుభూమన టిటిడి ఛైర్మన్ గా ఉన్నప్పుడు శ్రీవారి టిక్కెట్లను అక్రమంగా విక్రయించారు టిటిడిలో భూమన చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తాం.

## గదిలో మరిచిపోయిన నగదు తిరిగి భక్తురాలికి అప్పగింత




తిరుమల,ఆగస్టు 07,మనం న్యూస్:తిరుమలలోని ఆదిత్య బిర్లా విశ్రాంతి గృహంలో మధు శాలిని అనే భక్తురాలు గురువారం గదిలో మరిచిపోయిన రూ.39 వేలు, 600 డాలర్లు, యాపిల్ స్మార్ట్ వాచ్, వాలెట్ ను టీటీడీ సిబ్బంది తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా సిబ్బందికి సదరు భక్తురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి విచారణ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ కుమార్, మేనేజర్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ కు టైఫాయిడ్ జ్వరం వచ్చింది

**ప్రైవేటు మొబైల్ సిమ్ కార్డు వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు**

పూతలపట్టు ఆగస్టు 7 ( మనం న్యూస్ ): భారత్ సబ్చార్ నిగం లిమిటెడ్ బి ఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డ్ నెట్వర్క్ కి టైఫాయిడ్ జ్వరం వచ్చింది దేంతో విసుగు చెందిన ప్రజలు ఆకట్టుకునేందుకు ప్రైవేటు కంపెనీ వాళ్ళు ఆఫర్లు పెట్టి మొబైల్ సిమ్ కార్డులో ఆఫర్లో ఇవ్వడంతో అధిక సంఖ్యలో ప్రజలు ప్రైవేటు సిమ్ కార్డు వైపు మొగ్గు చూపుతున్నారు ప్రైవేటు కంపెనీల కన్నా ముందుగా బిఎస్ఎన్ఎల్ కంపెనీ వాళ్లు దేశంలో జాతీయ రహదారి వెంబడి పట్టణ ప్రాంతాల నందు టవర్లో ఏర్పాటు చేశారు ప్రయాణికులకు అనుకూ లంగా ఉంటుందని ఉద్దేశంతో సిగ్నల్ కోసం ఏర్పాటు చేయరు అంచలంచలుగా గ్రామీణ ప్రాంతాల నందు కూడా కొన్నిచోట్ల బీఎస్ఎన్ఎల్ టవర్లో ఏర్పాటు చేశారు అయితే బిఎస్ఎన్ఎల్ సిమ్ నుండి ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రవేటు కంపెనీలో ఆఫర్లు పెట్టడంతో అందరూ ప్రైవేటు కంపెనీ సిమ్ముల కోసం ఎగబడి ప్రజలుఅధిక సంఖ్యలో ప్రైవేటు సిమ్ కార్డు వైపు మొగ్గుచూపుతున్నారు ఒక రూపాయికి బిఎస్ఎన్ఎల్ సిం కార్డులో అంటున్నారు కానీ బిఎస్ఎన్ఎల్ హెడ్ ఆఫీస్ కు వెళితే 249 రూపాయలు సిమ్ కార్డుకు వసూలు చేస్తున్నారు దీంతో 45 రోజులపాటు అవుట్ గోయింగ్ రోజుకి 2%స్త్రఎ% నెట్వర్క్ వాడుకోవచ్చని పెద్దపెద్ద బోర్డులు ఏర్పాటు చేసి ఉన్నారు తీరా ఆఫర్ బాగుందని ప్రైవేటు సిమ్ కార్డులను వదిలి ప్రభుత్వానికి ఆదాయం రావలెను ఉద్దేశంతో చాలామంది వరకు ప్రజలు బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులో ఉంటున్నారు తీరా పట్టణ ప్రాంతాల్లో నుండి పనిచేస్తుందా కానీ తేరా గ్రామీణ ప్రాంతాల నందు ఇంటి లోపల ఉంటే నెట్వర్క్ పనిచేయడం లేదని పలువురు వాపోతున్నారు బిఎస్ఎన్ ఖాతాదారులు ఇంటి బయటకు వచ్చి వీధికి వస్తే మాటలు వినిపించి వినిపించకుండా పనిచేస్తూ ఉంది దీంతో విసుగు చెందిన చాలామంది వరకు ప్రైవేటు సిమ్ కార్డు వైపు మొగ్గు చూపుతో ఉన్నారు ఇది ఎలా ఉంటే సెల్ఫోన్లో ప్రైవేట్ కంపెనీలో వారి కంపెనీలు ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలను ఆకట్టుకునే విధంగా ఎన్నో ఆఫర్ల మీద ఆఫర్లు పెట్టి ఆకంటూ ఉన్నారు బిఎస్ఎన్ఎల్ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది ప్రజలకు మొదటిసారిగా పోస్ట్ పెయిడ్ అందుబాటులోకి తెచ్చింది బిఎస్ఎన్ ఎల్ సిమ్ సెల్ఫోన్ మాత్రమే అయితే ఇప్పుడున్న పరిస్థితి %ఎంఅశ్రీ% కు దాదాపుగా ప్రజలు మరిచిపోయే పరిస్థితి ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సిమ్ కార్డులో ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వాడుతున్నారు సంతలో కూరగాయలు పెట్టి అమ్మివిధంగా ప్రైవేటు కంపెనీవారు సంతల్లో రోడ్డులో బస్టాప్ ల నందు మరికొంత కంపెనీలో గ్రామాలకు వచ్చింది కార్డులో ప్రజల్లో ఇచ్చి ఆకట్టుకున్నారు ప్రైవేటు సిమ్ కార్డ్ యాజమాన్యం హై స్పీడ్ డేటా ఎప్పుడైనా నాన్ స్టాప్ స్ట్రీమింగ్ బ్రౌజింగ్ కలుగుతున్నాయని చెబుతూ 90 రోజులు ఉచిత హాట్స్పాట్ ఉంటుందని ఎక్కువగా ప్రచారం నిర్వహించే ప్రజలను మరింత చేరు అవుతున్నారు మొదటగా బిఎస్ఎన్ఎల్ కార్డులే ప్రజలకు అందుబాటులోకి వచ్చింది వచ్చిన కొత్తలో వేగబడి ప్రజలు కొన్నారు మరి ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ పేరు చెబితేనే ప్రజలకు వణుకు పుడుతూ ఉంది బిఎస్ఎన్ఎల్ అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వాటిని వదులుకో కూడదని ఇప్పుడు కూడా సిగ్నల్ అందిన అందుకున్న అదే కార్డును వాడుతున్నారు ఇది ప్రభుత్వం గుర్తిం చుకోవాల్సిన అవసరం ఉంది ల్యాండ్ లైన్ మాత్రమే అక్కడక్కడ కనిపిస్తూ ఉంది ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ జీతాలు తీసుకుంటున్న ఉద్యోగస్తులు ఎంతమంది బిఎస్ఎ న్ఎల్ సిమ్ కార్డులో ఉపయోగిస్తున్నారో గుర్తించవల సిన అవసరం ఎంతైనా ఉంది ఊహ తెలిసిన పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రైవేటు సిమ్ కార్డులో కంపెనీల పేరు చెబుతున్నారు బిఎస్ఎన్ఎల్ పేరు చెబితే అలాంటి కంపెనీ మనకు ఉందా అని అంటున్నారు ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు గురించి మరింత ప్రజలకు చేరువ ఏ విధంగా ప్రచారం నిర్వహించే చర్యలు తీసుకుంటే బిఎస్ఎన్ఎల్ కు పూర్వం తీసుకుని వచ్చే అవకాశం ఎంతైనా ఉంది అంటూ బిఎస్ఎన్ఎల్ ఖాతాదారులు కోరుకుంటున్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.



వాల్మీకిపురం ఆగస్టు 7 మనం న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్చెక్కులను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామపంచాయతీ బీదావాండ్లపల్లికి చెందిన సుభాష్ రెడ్డి గురువారం కలికిరి ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి డీలర్ సత్యనారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి దొరబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి ఆసుపత్రిలో ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉందని కూటమి ప్రభుత్వంలో ఆలస్యం కాకుండా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి న ఎ ా య ం వ ం ద ి ం చ డ ం సంతోషదాయకమని అన్నారు. చెక్కుల అందుకున్న ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని వారి కళ్ళలో ఆనంద భాష్పాలు చూస్తున్నామని ఈ కూటమి ప్రభుత్వానికి హారతులు పడుతున్నారని అన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన ఎస్వీ వైద్య కళాశాల



తిరుపతి, ఆగస్ట్ 7,మనం న్యూస్:ఎస్వీ వైద్య కళాశాల చిన్నపిల్లల విభాగము నందు గత వారం రోజులుగా చిన్నపిల్లల తల్లులకు, వారి సహాయకులకు, తల్లిపాల ముక్యతను గురించి, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో వారం రోజులుగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించి, ఎంతోమంది తల్లులకు బిడ్డ పుట్టినప్పుడు నుండి పాలు ఆవశ్యకతను వారికి వివిధ పద్ధతులలో తల్లిపాలు పట్టించడం ఎలా అనే విషయాన్ని వైద్యులు, వైద్య విద్యార్థులు, మరియు నర్సింగ్ విద్యార్థులు, ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ముఖ్యత్వం గురించి, వాడ వాడలా, గ్రామాల వారీగా గత వారం రోజులుగా ప్రపంచ తల్లిపాలు దినోత్సవం నిర్వహించాము. ఈరోజు ముగింపు సమావేశంలో చాలామంది తల్లులు ఈ ఆవశ్యకత గురించి తెలుసుకోవడానికి ముందుకు రావడం, తల్లిపాలు ముఖ్యత్వం గురించి, చిన్నపిల్ల తల్లుల సహాయకులకు కూడా, ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమం ఎస్ వి వైద్య కళాశాల, ఆధ్వర్యంలో ప్రసూతి ఆసుపత్రి మరియు చిన్న పిల్లల ఆసుపత్రి ఘనంగా నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ జయచంద్ర నాయుడు, డాక్టర్ అంజన్ కుమార్, వైద్యులు వైద్య విద్యార్థులు, మరియు నర్సింగ్ విద్యార్థులు తదుతరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్**





తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 07 (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీకి చెందిన అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కెవియన్ కుమార్ సూచించారు. గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విద్యాశాఖాధికారి చాంబర్లో ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి, అడ్మిషన్లకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, అడ్మిషన్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు ఉండకూడదని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే పరిమితమై ఉండాలని, అధికంగా వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చినట్లయితే సంబంధిత కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెగ్యులర్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుతీర్ణులైన విద్యార్థుల వివరాలు సేకరించి, వారిని ఓపెన్ స్కూల్లో చేరేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమని స్పష్టం చేశారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలనీ, కనీస విషయ పరిజ్ఞానం ఉన్న వారినే చేరదీయాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో స్వయంగా మాట్లాడి ఆమోదానంతరం అడ్మిషన్లు కల్పించాలన్నారు. అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు పలుమార్లు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తమ సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా పుస్తకాలు, సర్టిఫికెట్ల పంపిణీలో తలెత్తుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గత విద్యాసంవత్సరానికి సంబంధించిన కొంతమంది అభ్యర్థులకు ఇంకా సర్టిఫికెట్లు అందలేదని తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షల సమయంలో ఇతర పోటీ పరీక్షలు నిర్వహించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ గురుస్వామి రెడ్డి, రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త నరసింహారావు, జిల్లాలోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సులు పెద్ది రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ..: జడ్పీటీసీ



మనం న్యూస్ సదుం ఆగస్టు 7:చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని బూరగామంద, అమ్మగారిపల్లి, గోంగివారిపల్లి నడిగడ్డ గ్రామాలలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైసీపీ మండల కన్వీనర్ ర్దేటప్ప రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈసందర్భంగా జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీసులు పెద్ది రెడ్డి కుటుంబ సభ్యులపై ఎల్లపుడు ఉంటాయాన్నారు మోసపోరిత రాజకీయ కక్షలతో రాజాం పేట ఎంపీ పెద్ది రెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి ని అక్రమ అరెస్ట్ చేయడం చాలా బాధాకరం హామీలు అమలు చేయడం పై ద్రుష్టి పెట్టకుండా ప్రజధారణ పొందిన నాయకులను జైల్లో పెట్టడమే అజండాగా పెట్టుకున్న ప్రభుత్వ పెద్దలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు మిథున్ రెడ్డి త్వరగా విడుదల కావాలని గ్రామ దేవతలకు పూజలు చేసారు. ఈకార్యక్రమం లోసర్పంచ్ లు నర్మదా,వరలక్ష్మి,ఐశ్వర్య, వెంకటరమణ,ఎంపీటీసీ మల్లికార్జున ,వైసీపీ నాయకులు నారాయణ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఇమ్రాన్, సాకేత రెడ్డి, వాసు,వెంకటస్వామి, రమేష్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

# భద్రత పై దృష్టిసారించిన ఐజీ-పీసీఎస్సీ మిస్ అరోమా సింగ్ ఠాకూర్ పర్యటన

**తిరుపతి రైల్వే స్టేషన్ తనిఖీ, అధికారులతో సమీక్ష**



తిరుపతి, ఆగస్టు 7, మనం న్యూస్ :దక్షిణ మధ్య రైల్వేకు చెందిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) ఇన్స్పెక్టర్ జనరల్–కమ్–ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ మిస్ అరోమా సింగ్ ఠాకూర్ బెస్తవారం తిరుపతికి అధికారిక పర్యటనలో భాగంగా విచ్చేశారు.తిరుపతి రైల్వే స్టేషన్కు చేరుకున్న ఆమెకు, ఆకాష్ కుమార్ జైస్వాల్ (డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్, గుంతకల్), రాజగోపాల రెడ్డి (అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్, రేణిగుంట), ఎం. సందీప్ కుమార్ (ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ తిరుపతి), వెంకటేశ్వర్లు (ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్/రేణిగుంట) తదితర అధికారులు గౌరవ వందనం (%+ఋతీఎ శీట నశీఅశీబతీ%) తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మిస్ అరోమా సింగ్ ఠాకూర్ తిరుపతి రైల్వే స్టేషన్ను తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న భవన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీసీ టీవీలు, బ్యాగేజ్ స్కానర్లు, మెటల్ డిటెక్టర్లు వంటి ఆధునిక భద్రతా పరికరాల అవసరంపై సంబంధిత అధికారులతో చర్చించారు.ఆ తర్వాత రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గవర్నమెంట్ రైల్వే పోలీస్ (జిఆర్పి) అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, రైళ్లలో మహిళలపై జరుగుతున్న దాడులు, దొంగతనాలు, ఇతర నేరాలపై చర్చించారు. తిరుపతి రైల్వే స్టేషన్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద కేసు వివరాలను కూడా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “భారతీయ రైల్వే వ్యవస్థలో ఆర్పిఎఫ్ పాత్ర అత్యంతకీలకమైనది. రైల్వే ఆస్తుల రక్షణతో పాటు ప్రయాణికుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. నేరాల నియంత్రణకు స్థానిక పోలీస్ మరియు %+ౖా%తో సమన్వయం మరింత బలోపేతం చేయాలి,” అని సూచించారు.ఈ పర్యటనలో ఆమె ఇచ్చిన సూచనలు, భద్రతా రంగానికి మరింత బలాన్నిస్తాయని అధికారులు తెలిపారు.

## తిరుపతిలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ షోరూం శుభ ప్రారంభం



తిరుపతి,ఆగస్టు 07, మనం న్యూస్ :సాయి సిల్క్స్ ( కళామందిర్ ) లిమిటెడ్ తమ కార్యకలాపాలను విస్తృతం చేయడంలో భాగంగా తమ సంస్థ యొక్క ప్రముఖ చీరల బ్రాండ్ కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ ను తిరుపతి, అన్నమయ్య సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్ లో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ షోరూంను ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకర్త శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి మరియు టీటీడీ బోర్డు చైర్మన్ బీ.ఆర్ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇతర ప్రముఖులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వరమహాలక్ష్మి సిల్క్స్ డైరెక్టర్ రాజేష్ అన్నం మాట్లాడుతూ తమ సంస్థ యొక్క 70వ షోరూంను తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ వద్ద స్వచ్ఛమైన కంచి పట్టుచీరలు, హ్యాండ్లూమ్, బనారస్, పటోల కోట, పైఠాని, కుప్పదం, ప్రీమియం ఎత్నిక్ మరియు అన్ని రకాల చీరలు అత్యంత తక్కువ ధరలకు లభిస్తాయని అన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటకలో, మరియు వివిధ బ్రాండ్ల రూపంలో మా కార్యకలాపాలు నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో కాంచీపురం వరమహాలక్ష్మి సిల్క్స్ 8వ షోరూం అని తెలిపారు. కాంచీపురంలో అతిపెద్ద షోరూం కలిగి ఉండటంతో పాటు సొంత మగ్గాలు, చేనేత కార్మికులు ఉండడంతో మార్కెట్లో మరెవ్వరు ఇవ్వలేని క్వాలిటీ మరియు ధరలు తమ బ్రాండ్ ఇవ్వగలుగుతుంది అని తెలిపారు. ఇటీవలే సాయి సిల్క్స్ ( కళామందిర్ ) లిమిటెడ్ ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే.

## నేడు వరలక్ష్మీ వ్రతం



సోమల ఆగస్టు 7 మనం న్యూస్: మండలంలోని ఆవుల పల్లెలో వెలసిన ప్రసిద్ధ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు తిరుమలలో తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అర్చకులు గోపి స్వామి గురువారం తెలిపారు . ఆయన వివరాల మేరకు ఉదయం 6 గంటలకు శ్రీనిలా భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం పూజలు నిర్వహిస్తామన్నారు. 9 గంటలకు మహా మంగళహారతి సమర్పణ ఉంటుందన్నారు. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు . పూజలకు హాజరయ్యే భక్తులకు స్వామివారి పవిత్రమైన కుంకుమ పసుపు మరియు కంకణ దారము పంపిణీ చేస్తామని అన్నారు. 10 గంటలకు అన్నదానం ఏర్పాటు చేయబడిందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**రూ.6లక్షల జరిమానా**

**తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



తిరుపతి క్రైమ్, ఆగస్ట్ 7,మనం న్యూస్: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 145/2022 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా రామచంద్రాపురం బీటు పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తిరుపతి జిల్లాకు చెందిన వి. షణ్ముగం, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమ ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## సోమల మండలంలో మోస్తరు వర్షం



సోమల ఆగస్టు07 మనం న్యూస్: సోమల మండల వ్యాప్తంగా గురువారం వేకువజామున 4 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఓ మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా వర్షం కురవడంతో మండల నలుమూలల వాగులు వంకలకు జలకల సంతరించుకున్నది. ఆవుల పల్లె సమీపంలోని సీతమ్మ చెరువు వంక ఉధృతంగా ప్రవహించడంతో 10 గ్రామాల ప్రజలకు రాకపోకలు ఆగిపోయాయి. గార్గేయ నది వర్షం నీటితో గల గల పరుగులు తీస్తోంది. పలుచోట్ల ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లడానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వంకలు దాటి వెళ్లారు. కందూరు కు తూర్పు వైపునున్న పల్లెలలో వర్షం మరియు గాలి దాటికి పలుచోట్ల చెట్లు నేలకు వాలాయి. వరి నాట్లకు సిద్ధమైన రైతులు ఈ వర్షం అనుకూలంగా ఉన్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఏది ఏమైనా మండలంల ఐదు రోజుల్లో కురుస్తున్న వర్షానికి కుంటలు చెరువులకు కొద్దిపాటి జలకల సంతరించుకున్నది.

## బీజేపీ తీర్థం పుచ్చుకొన్న డ్రైవర్ రాజ



వాల్మీకిపురం ఆగస్టు 7, మనం న్యూస్: వాల్మీకిపురం పట్టణం కొత్తపేట వీధికి చెందిన లేట్ వేణుగోపాల్ కుమారులు లక్ష్మీనారాయణ అలియాస్ డ్రైవర్ రాజా గురువారం భారతీయ జనతా పార్టీ వాల్మీకిపురం మండల జనరల్ సెక్రటరీ విష్ణు చైతన్య ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వం తీసుకోవడం జరిగింది.. ఈయన గతంలో తెదేపా, వైసిపి పార్టీలో కొనసాగారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు



## శాస్త్రోక్తంగా తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

శ్రీకాళహస్తి ఆగస్టు 07 మనం న్యూస్: తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టర్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 09వ తేదీ పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుదీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.టీటీడి ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

## న్యాయానికి సంకెళ్లు!

### ఎన్నాళ్లు వైసీపీపై టిడిపి దౌర్జన్యకాండ!



పూతలపట్టు ఆగస్టు 7 (మనం న్యూస్): ఆకిలై అన్నమడిగితే పిచ్చోళ్ళన్నారు కడుపు మండి న్యాయం అడిగితే జైలుకు పంపారు మన కూటమి ప్రభుత్వం సినిమా కోసం ఒక గేయ రచయిత రాసిన పాట అయితే మన ఆంధ్ర రాష్ట్రంలో నిజంగా కళ్ళకు అద్దినట్టుగా ప్రజలకు కంటికి కనిపిస్తూ నా సంఘటనలు ఇలాంటి సంఘటనలు మన రాష్ట్రంలో వైసిపి నాయకులపై జరుగుతున్న నిర్బంధాలు కక్ష సాధింపు సరేలే ఎందుకు నిదర్శనం అంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల సంఘం వేదిక కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు వైసీపీ నాయకులపై జరగకుండా అందరం కలిసికట్టుగా ఉండి పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వైసిపి కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు రాష్ట్రంలో పేరుపొందిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలాంటివారు ఎంతో మంది నాయకులను అణిచివేతకు గురిచేస్తుంది ప్రశ్నిస్తే కేసులు అభివృద్ధి గురించి అడిగితే నిర్బంధాలు ఇది న్యాయమా అంటూ ఆయన ఆవేదనకు లోనయ్యారు కొన్నేళ్లు వెన్నెల కొన్ని నాళ్ళు చీకటిని విషయాన్ని వారు మరచినట్లు ఉన్నారు ఇది జగమఎరిగిన సత్యం కళ్ళ మూసుకుని పిల్లి పాలు తాగినట్లు ఉందనే ఆయన ఎద్దేవా చేశారు ఇలాంటి సంఘటనలు ఇకమీదట పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులపై ఉందని ఆయన పేర్కొన్నారు

## తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేస్తున్న టీడీపీ నాయకులు, స్థానికులు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని కాపాడండి



తంబళ్లపల్లె మనం న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని దురాక్రమణల నుంచి కాపాడాలని టీడీపీ నాయకులు, స్థానికులు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని స్థానికులు కొంత మంది సొంత అవసరాలకు ఆక్రమించుకున్నట్లు తెలిపారు. దీని వలన మైదానం విస్తీర్ణం చాలా వరకు తగ్గిపోయి విద్యార్థులు ఆడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి కళాశాల మైదానాన్ని సర్వే చేయించి మైదానాన్ని దురాక్రమణల నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు చంద్రశేఖర్, వికలాంగ అధ్యక్షుడు రామాంజులు, టైలర్ శీన, దళిత నాయకులు ఐసులలకిట్ట, రెడ్డప్ప, అమరనాథ్ తదితరలు పాల్గొన్నారు.

## 5 ఏళ్లుగా టిటీడీలో పదోన్నతులు ఎందుకు లేవు

### యాజమాన్యానికి కందారపు మురళి సూటి ప్రశ్న



తిరుపతి ఆగస్టు 7 మనం న్యూస్ : ఐదు సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగులకు రావాల్సిన పదోన్నతులు ఎందుకు ఆగిపోయాయో, టీటీడీ యాజమాన్యం సమాధానం చెప్పాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎస్సీ, ఎస్టీ రోస్టర్ పాయింట్ లో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, దీర్ఘకాలంగా ఉద్యోగులకు ప్రమోషన్లు నిలిపి వేయడం అర్థం లేనిదని మురళి విమర్శించారు. టిటిడీలో పదోన్నతి లేకుండానే సుమారు 100 మందికి పైగా ఇటీవల రిటైరయ్యారని గుర్తు చేశారు. 100 మందికి పైగా కారుణ్య నియామకాలకై ఎదురుచూస్తున్నారని తెలిపారు. డిగ్రీ, పీజీలు పూర్తి చేసిన వారికి కారుణ్య నియామకాల కింద నాలుగవ తరగతి ఉద్యోగులుగా రిక్రూట్ చేసుకుంటున్నారని, టీటీడీ లో ప్రమోషన్లు ఇవ్వని కారణంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీలు ఏర్పడలేదని తెలిపారు. పదోన్నతులు లేక అటెండర్లు, అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు, ఏఈఓలు, డిప్యూటీ ఈఓలు ప్రమోషన్లకై ఏళ్ల తరబడి వేచి ఉన్నారని గుర్తు చేశారు. ఉద్యోగులు నష్టపోకుండా పదోన్నతులు కల్పించాలని కోరారు.

## తల్లిపాల ఆవశ్యకతను ప్రతి తల్లి గుర్తించాలి




ఏర్పేడు ,ఆగస్టు 07: మనం న్యూస్: తల్లిపాల ఆవశ్యకతను ప్రతి తల్లి గుర్తించాలి అని అంగన్వాడి వర్కర్లు అవగాహన కలిగించారు. ఏర్పేడు మండలం సీతారాంపేట అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు భాగంగా శిశువుకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుంది అని అధికారులు అవగాహన కలిగించారు. రేణిగుంట ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణవేణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సూపర్వైజర్ పి.భారతి, అంగన్వాడి కార్యకర్త కె. సంధ్య లక్ష్మి ,ఆశా వర్కర్ అంగన్వాడీ కార్యకర్త కే. విజయలక్ష్మి ,జయంతి ,అనూష గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.


## హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం

### మాట నిలబెట్టుకున్న నారా చంద్రబాబు నాయుడు: షాకీర్ అలీ



శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్: హజ్ యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందే అనీ రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు,హజ్ యాత్ర కొరకు 2025లో 72 మంది విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రాన్ని మొదట ప్రాధాన్యతగా ఎన్నుకున్నారు,యాత్రికులు తక్కువగా ఉండడంతో విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దు చేయడం జరిగింది అందువల్ల వారంతా హైదరాబాద్ నుండి వెళ్లి యాత్రను పూర్తి చేసుకుని వచ్చారు,వారందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిందని షాకిర్ అలీ తెలిపారు 2026వ సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళేవారు విజయవాడ నుండి వెళ్తే వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు .ముస్లింల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని గతంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి కూడా ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలాలు లేవని అన్నారు,గత వైసిపి ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తే చంద్రబాబు నాయుడు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమందికి రుణ సౌకర్యాలు కల్పించి. వారికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని తెలిపారు,ఇమామ్ మోజన్ లకు వేతనాలు మరియు విదేశీ విద్య కింద బాగా చదువుకొనే విద్యార్థులకు స్కాలర్షిప్లు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన విధానంతో శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకు ఈద్గా అభివృద్ధి,షాదీ మహా రిపేర్సు పనులు చేసిన వ్యక్తి అని ముస్లింలకు అనేక పనులు చేయడానికి సిద్ధంగా ఉన్న ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉచితమినరల్ వాటర్ బంద్.



పీలేరు ఆగస్టు 7 మనం న్యూస్. పీలేరు పట్టణంలో వైసిపి ప్రభుత్వంలో ఎంపీ నిధులు కింద 20 మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఇప్పుడు మినరల్ వాటర్ నీళ్ళు వదిలే వారికి జీతాలు ఆలస్యం కావడంతో వాటర్ ప్లాంట్ కేంద్రాలకు తాళాలు వేశారు. ప్రజలు త్రాగునీరు బిందె10నుండి 15 రూపాయలు ఇచ్చి కొనుక్కోవాల్సి వస్తుంది. శ్రీనాధపురం కాలనీలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గత మూడు రోజుల నుండి తాళాలు వేశారు. కారణమడిగితే మాకు జీతాలు రావట్లేదు అందుకే తాళాలు వేసామని అంటున్నారు. ఏదేమైనా మినరల్ వాటర్కు ఆలవాటుపడ్డ ప్రజలు అవి ఇప్పుడు వదలకు పోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు గ్రామపంచాయతీ వారు తక్షణమే చోరవ తీసుకొని పరిష్కారం చూపాలని కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రావిళ్ళ మునిరాజ



తొట్టంబేడు, ఆగస్టు 7, మనం న్యూస్:తొట్టంబేడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు మణి కుమార్తె వివాహ మహొత్సవం ఆహ్వానం మేరకు గురువారం తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ ముదిరాజ్,వాసు నాయుడు, కమలాకర్, చింతగింజల సునీల్, పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలసిన స్కౌట్స్ సభ్యులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్: డివైఈవో టి.మహేశ్వరరావును స్థానిక అర్పిబిఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా ఆయనను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇంచార్జి కార్యదర్శి జి.విజయకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ చేపడుతున్న ట్రైనింగ్ ఇతర సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ కే వెంకటాద్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ కూల్చివేత దారులపై చర్యలు తీసుకోండి.

### తపసి మురళి రెడ్డి.



చంద్రగిరి ఆగస్టు 7 మనం న్యూస్: మండలం పరిధి తొండవాడ ముఖద్వారం వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను కూలగొట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థుడు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, ఆ రహదారిలో ప్రయాణికులు కోసం గతంలో నిర్మించిన బస్సు షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవటంతో దాని పక్కనే ప్రభుత్వ భూమితో పాటు మరికొంత తన పట్టా భూమిలో దాత ఇందు మౌలి రెడ్డి బస్సు షెల్టర్ నిర్మించడం జరిగింది. బుధవారం రాత్రి సదరు బస్ షెల్టర్ కు దక్షిణం వైపు గల భూమిలో వెంచర్లు వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు తమ ఆర్థిక స్వలాభం కోసం హిటాచి తో బస్సు షెల్టర్ కూల్చివేయటమే కాకుండా వాల్టా చట్టాన్ని అతిక్రమించి సుమారు 200 సంవత్సరాల వయసు గల ప్రయాణికులకు నీడనిస్తున్న మర్రిచెట్టు కొమ్మలను పూర్తిగా తొలగించి చెట్టును పేర్లతో సహా పెగలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకోవటం జరిగిందని మురళి రెడ్డి పోలీసు కు ఫిర్యాదు చేశాడు. పదిమందికి ఉపయోగపడే బస్సు షెల్టర్ ను మరియు మర్రి చెట్టును తొలగించిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పై చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ఫిర్యాదులో కోరారు.

## ప్రపంచ తల్లి పాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమం



చంద్రగిరి ఆగస్టు మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ ,కమ్యూనిటీ మెడిసిన్ ,హెచ్ ఓ డి డాక్టర్ .సునీత గారి అధ్యక్షతన ఆర్ హెచ్ టి సి ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ .ఐ .యుగంధర్ గారి ఆధ్వర్యంలో "ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు"అవగాహన సదస్సు మరియు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో తల్లిపాల వలన కలిగే లాభాలు ప్రసవం అయిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలనిముర్రుపాలు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని .కాన్పు తర్వాత జరిగే రక్తస్రావము అదుపులో ఉంటుందని,తల్లిపాలు త్రాగించుట వలన బిడ్డకి శ్వాసకోస వ్యాధులు పేగుకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంటాయని మరియు బిడ్డకి వ్యాధి నిరోధక శక్తి పెరిగి మరణాల రేటు తగ్గుతుందని లితరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు అదుపులో ఉంటాయని తెలిపారు. తల్లికి రొమ్ము క్యాన్సర్లు రాకుండా ఉంటాయి బిడ్డకు పాలు ఇవ్వడం వలన వెంటవెంటనే గర్భం రాకుండా ఉంటుంది పిల్లలు ఆరోగ్యంగా ఆదర్శవంతంగా మంచి నడవడికతో సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా ఎదుగుతారని తెలిపారుఅపోహలు మూఢనమ్మకాలు వద్దు తల్లిపాలు త్రాగించుటవలన తల్లి అంద విహీనంగా కనబడుతుందని అలాగే ముర్రుపాలు తాగించకుండా పుట్టలో పోయాలని తల్లిపాలు తాగించుట వలన పిల్లలు మొరటుగా తయారవుతారని భావించరాదు.తల్లి బిడ్డకు ఏ పద్ధతిలో పాలు ఇవ్వాలో వీడియో ద్వారా వివరించారు ఎంత సమయానికి ఇవ్వాలి కవల పిల్లలయితే ఏ విధంగా పాలు పట్టించాలి అనే విషయాలని వివరించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ కళ డాక్టర్ దయాకర్ డాక్టర్ హేమచంద్ర డాక్టర్ హేమలత , డాక్టర్ శ్రీధర్ డాక్టర్ మధుసూదనరావు డాక్టర్ సౌమ్య ప్రియ డాక్టర్ రేవతి అలాగే పిజి డాక్టర్లు వినాయక హరితేజ ,కీర్తిగా ,కేతన ,వైష్ణవి మేఘ మరియు మెడిసిన్ విద్యార్థులు సిడిపిఓ , ప్రదీప డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం టాటాబాయి విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ జె .రామకృష్ణ సూపర్వైజర్లు నారాయణరాజు తులసీరామ్ ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి గిరిజ శశిరేఖ, మరియు అంగన్వాడి సిబ్బంది గర్భవతులు బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సదుంలో ఏనుగుల గుంపు

మనం న్యూస్ సదుం ఆగస్టు 7:చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని బూరగామంద పంచాయతీ పరిధిలోని గంటావారిపల్లి పరిసర ప్రాంతాలలో గురువారం ఏనుగుల గుంపు సంచారించడంస్థానికులు భయాందోళనకు గురైతున్నట్లు స్థానికులు తెలిపారు గతలోనూ పలుసార్లు ఏనుగులు పంటపొలాలను ధ్వంసం చేసినట్లు వివరించారు అటవీ అధికారులు చొరవ తీసుకొని ఏనుగులు పంటపొలాల్లోకి రాకుండా చూడాలని పలువురు కోరుచున్నారు

## అమ్మవారి సేవలో రాష్ట్ర రెవెన్యూ శాఖ అనగాని సత్య ప్రసాద్.



తిరుచానూరు, ఆగస్టు 07 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ నీ ఘనంగా సన్మానించిన తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, హరిరామ్ రెడ్డి, దామ సాయి రాయల్.

## చూసిన కనులదే భాగ్యం

### నేడు మిట్స్ వరలక్ష్మి వ్రతం



కురబలకోట, ఆగస్టు 7, మనం న్యూస్: అంగళ్లులోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా రెడ్డెప్ప నాయుడు కాలనీలో జరిగే వరలక్ష్మి వ్రతంకు మహిళలు హాజరుకావాలని కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్ చౌదరి కోరారు. ఆయన మాట్లాడుతూ కళాశాల అధ్వర్యంలో ప్రతి ఏటా భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి కూడా ఉత్సాహంతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ కావడంతో ఉరిమే ఉత్సాహంతో వరలక్ష్మి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుటుంబాల శ్రేయస్సు, సంపద, ఆరోగ్యం కోసం ఈ వ్రతం చేయడం అనవాయితీగా వస్తోంది. అమ్మ వారి ఆశీస్సులను అందుకోడానికి అందరూ హాజరు కావాల్సిందిగా కోరారు

## అమ్మవారి వరలక్ష్మి వ్రతం ఆఫ్లైన్ ద్వారా భక్తులకు టికెట్లను అందజేస్తున్న డిప్యూటీ ఈవో హరింద్రనాథ్.




తిరుచానూరు, ఆగస్టు 07 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8వ తేదీన వరలక్ష్మి వ్రతాన్ని అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో నిర్వహించనున్న విషయం విధితమే. ఈ క్రమంలో గురువారం టిటిడి వారు ఆఫ్లైన్ ద్వారా 150 టికెట్లను భక్తులకు విక్రయించారు. టికెట్లను ఉదయం 9 గంటల నుండి పంపిణీ చేయడానికి ప్రారంభించగా భక్తులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ లో వేచి ఉండి టికెట్లను పొందారు. కావున భక్తులందరూ శ్రీ పద్మావతి అమ్మవారి సేవలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, వీజీవో సురేంద్ర, ఏవీఎస్వో లు రాధాకృష్ణ మూర్తి, రమేష్, ఎఇఓ దేవరాజులు సూపరింటెండెంట్ రమేష్, విఐ మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ భాజపా అధ్యక్షుడు పర్యటనను జయప్రదం చేయండి

### బి.కొత్తకోట మండల బిజెపి నాయకుడు పసుపులేటి గోపి పిలుపు



బి.కొత్తకోట ఆగస్టు 7 మనం న్యూస్: ఈనెల 10వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ పర్యటించనున్నారని,ఆయన పర్యటనను దిగ్విజయం చేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణ బిజెపి నాయకులు పసుపులేటి గోపి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలిసారి అన్నమయ్య జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఘనమైన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ఏపీకి అందిస్తున్న సహకారంపై చర్చించనున్నారు.కావున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళలలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేయండి: శ్రీనివాసులు




రామచంద్రాపురం: స్వయం సహాయక సంఘాల సభ్యులలో అక్షరాస్యతను పెంపుదల చేసి నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి శ్రీనివాసులు అన్నారు. గురువారం వెలుగు కార్యాలయంలో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం పై మహిళ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించాలని కోరారు. మహిళలు ప్రతి ఒక్కరూ మీన్స్ బుక్కుల్లో, చెక్కుల్లో సంతకాలు పెట్టేలా తయారు చేయాలన్నారు. వయోజన విద్య సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ విద్యే విజ్ఞానానికి మూలమని, అక్షరాలు నేర్చుకోవడం వల్ల అక్షర జ్ఞానం కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుమూర్తి, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రియల్ వెంచర్ కోసం.. రాత్రికి రాతే బస్సు షెటర్ కూల్చివేత

**భారీ వటవృక్షం, బస్సు షెల్టర్ కూల్చివేసిన వైసిపి నాయకులు.**

**బస్ షెల్టర్ను కూల్చివేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి**

**కూల్చివేతకు ఉపయోగించిన భారీ యంత్రాలు సీజ్.**

**రాత్రి వేళల్లో గంటల తరబడి కరెంటు ఆఫ్ చేసి కూల్చివేశారు**






చంద్రగిరి: ప్రయాణికులు, బాటసారులు, వాహన చోదకులు సేద తీర్చుకునేందుకు ఆర్ అండ్ బి సంబంధించిన స్థలంలో గతంలో ప్రభుత్వం, దాతలు ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్ రియల్ ఎస్టేట్ వెంచర్ కు అడ్డంగా ఉందని, దారి కోసం రాత్రికి రాత్రే భారీ యంత్రాలతో కూల్చి వేసిన సంఘటన బుధవారం రాత్రి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో చోటుచేసుకుంది. చంద్రగిరి – తిరుపతి ప్రధాన రహదారిలో తొండవాడ మలుపు వద్ద గ్రామానికి చెందిన దాత ఇందుమౌళి రెడ్డి తన కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం బస్సు షెల్టర్ ను నిర్మించారు. ఆ బస్సు షెల్టర్ పక్కనే ఉన్న రియల్ వెంచర్కు అడ్డంగా ఉందని, ఆ బస్సు షెల్టర్ ను తొలగించి ఆ స్థలం ద్వారా ఆ వెంచర్ కు రోడ్డు ఏర్పాటు చేస్తే ప్లాట్లు ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు రియల్ ఎస్టేట్ బ్రోకర్లైన స్థానిక వైసీపీ నాయకుడు, సర్పంచ్ భర్త చంద్రమౌళి రెడ్డి, సిరిపిరెడ్డి దేవరాజు రెడ్డి, మల్లయ్య పల్లికి చెందిన చంద్రారెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి మరి కొంతమంది ఈ ఘటనలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. బస్ షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కూల్చివేతకు ఉపయోగించిన హిటాచిని, లారీని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆదాయం కోసం బస్సు షెల్టర్ను అక్రమంగా కూల్చివేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బషెల్టర్, పెద్ద మర్రిచెట్టును తొలగించే నేపథ్యంలో స్థానిక వైసీపీ నాయకుడు చంద్రమౌళి రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, లు సమీపంలో ఉన్న విద్యుత్ ఏవి కనెక్షన్ స్విచ్ ను విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా గ్రామస్తులకు విద్యుత్ సప్లై లేకుండా ఆపివేశారు. దీంతో కొంతమంది చెట్టు కొమ్ములు తొలగిస్తున్నారని కరెంట్ సప్లై లేదని, మరి కొంతమంది ఎందుకు సప్లై ఆఫ్ చేశారని విద్యుత్ సబ్ స్టేషన్లకు ఫోన్లు కూడా చేశారు. పోలీస్ స్టేషన్కు దగ్గరలో ఇంత దౌర్జన్య,ఘోర సంఘటన జరుగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు, ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కూల్చివేత పూర్తయిన తర్వాత పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నట్లు నాటకాలు ఆడారని గ్రామస్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కూడా వైసీపీ నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతుంటే ఇక్కడ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు. బస్సు షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కొలిచివేతకు పాల్పడిన వైసిపి నాయకులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టి మురళి రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే స్థలములో బస్సు షెల్టర్ను పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా తమ అనుమతి లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా, రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఏవి స్విచ్ ఆఫ్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపి నిలుపుదల చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు ఆర్ అండ్ బి స్థలంలోని బస్ షెల్టర్, వందేళ్ళ వటవృక్షాన్ని కూల్చివేసిన పట్టించుకోకుండా చూచి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ తొండవాడ గ్రామంలో బస్ షెల్టర్ కూల్చివేత పై ఉద్రుత వాతావరణం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి బర్సేటర్ కూల్చివేసిన వ్యక్తులను అరెస్టు చేస్తారా లేదా వేచి చూడాలి,

# వినాయకుడి కుంబాభిషేకాన్ని జయప్రదం చేయండి

**సరవేగంగా ఆలయ నిర్మాణ పనులు**

**వైసిపి హయాంలోనే గ్రామాల్లో ఆలయాలు ఏర్పాటు**



వెదురు కుప్పం. మనం న్యూస్ ఆగస్టు 7: వెదురు కుప్పం మండలంలోని సిఆర్ కండ్రిగ గ్రామం వద్ద వరసిద్ధి వినాయకుడి ఆలయ నిర్మాణం పనులు సరవేగంగా జరుగుతున్నాయి. గత వైసిపి హయాంలో దళిత గ్రామాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. వెదురుకుప్ప%శీ% మండలంలో ఏ ఎస్ సి కాలనీలో లేనివిధంగా ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. పెనుమూరుకు వెళ్లే రహదారి పక్కన నిర్మించిన ఈ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది ఆలయ ముందు భాగంలో ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ఆలయానికి ముందు భాగం పెద్ద ఆర్చి నిర్మాణం భక్తులను ఆకట్టుకుంటున్నది. ఆలయం లోపల వినాయకుడు గుడి ఎడమవైపున నాగదేవతల ఆలయం కుడి పక్కన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నిర్మించారు. దాతల సహాయంతో ఎక్కడలేని విధంగా ఆలయం చుట్టూ ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ధర్మకర్త రామయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు గుడి ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో శ్రీవాణి ట్రస్టు ద్వారా 10 లక్షలు మంజూరు చేయించారని అన్నారు. గ్రామస్తులు దాతల సహాయంతో సుమారు 75 లక్షలతో వినాయకుడి గుడి నిర్మాణాల పనులు సరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వైసిపి హయంలో అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఆలయ నిర్మాణాలు చేపట్టమన్నారు. ఈనెల 9, 10, 11 వ తేదీలలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తామని చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు భక్తులు భారీ ఎత్తున విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, స్థానిక సర్పంచ్, పంచాయతీరాజ్ వింగ్ జిల్లా కార్యదర్శి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులు తరతరాల వారసత్వ సంపద చేనేత

**అగ్గిపెట్టెలో ఇమిడిపోయే చీరను నేసిన ఘనత మన నేతన్నల సొంతం.. జాతీయ చేనేత దినోత్సవ శు భాకాంక్షలు...**

**చేనేత కార్మికులకు రూ.24 వేలు నేతన్న నేస్తం ద్వారా అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే...**

**వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం**



మదనపల్లె, ఆగష్టు 7,మనం న్యూస్: మదనపల్లెలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం భారతీయులు తరతరాల వారసత్వ సంపద చేనేత,అగ్గిపెట్టెలో ఇమిడిపోయే చీరను నేసిన ఘనత మన నేతన్నల సొంతం, నాడు స్వాతంత్ర్య సంగ్రామంలో విదేశీవస్తువుల బహిష్కరణ,

స్వదేశి వస్తువుల పునరుద్దరణలో చేనేత ప్రధాన భూమిక పోషించిన భారతీయుల సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ కార్మికుల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని, నేతన్న నేస్తం ద్వారా చేనేత కార్మికులకు భరోసా ఇచ్చి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మదనపల్లెలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం నిర్వహించారు. చేనేత కార్మికులను సన్మానించి వారి శ్రమకు తగిన ఫలితం దక్కినప్పుడే కార్మికుల కుటుంబాలలో వెలుగులు విరజిమ్ముతాయని, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

చేనేత వస్త్రాల వాడకాన్ని పెంపొందిద్దాం చేనేత తయారీ దారులకు అండగా నిలుద్దాం అంటూ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అత్యధికంగా వస్త్రాలు తయారు చేసే చేనేత రంగం పైన ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. చేనేత కార్మికులకు అన్ని విధాలా ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతన్నల మదిలో నిలచిపోయారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా చేనేత కార్మికులకు ఏటా 24 వేల రూపాయలు అందించడం జరిగిందని వివరించారు. ఏ రంగంలో అయిన కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేతన్న నేస్తం తొలగించడం ద్వారా చేనేత కార్మికులు తీవ్ర ఆర్ధిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే కార్మికులకు తగిన భరోసా వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివయ్య, ఎస్.రమేష్, మునిశేఖర్, రామాంజులు, చరణ్, రేవతి, మేరీ, వినుతా బాయి, వెంకట్రమణ, రమణారెడ్డి, మధు, నారాయణ, మణికంఠ, మహేష్, మిలటరీ మల్లికార్జున, శారదా రెడ్డి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# బిపి మండల్ కు గజమాలతో బీసీ నాయకులా ఘన నివాళులు

**ఆగస్టు 7 న మండల్ డేగా జరుపుకుందాం**

**బీసీ నాయకులు వంకీ పురం పవన్**



తిరుపతి ఆగస్టు 7 మనం న్యూస్ : బిందేశ్వర ప్రసాద్ మండల్ విగ్రహానికి గజ మాలలు వేసి బీసీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వన్కిపురం పవన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆగస్టు 7న బీపీ మండల్ డే గా జరుపుకోవాలని తెలిపారు. మండల్ డే సందర్భంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పనకు కృషి చేసిన బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) గారికి గజమాల తో ఘనంగా నివాళ్లు అర్పించిన వంకీపురం పవన్ (ప్రధాన కార్యదర్శి) బి సి ఎంప్లాయిస్ ఫెడరేషన్.

కొంత మంది సాధించిన చిన్నచిన్న విజయాలకే ఎంతో పొంగిపోతుంటారు. కొందరు ఎన్నో విజయ సౌధాలను అధిరోహించినా సాదాసీదా జీవితం గడుపుతుంటారు. అలాంటి వారు ప్రభావశీల,కాలాతీత వ్యక్తులుగా,చారిత్రక పురుషులుగా చరిత్రలో నిలిచిపోతారు. ఈ కోవకు చెందిన మణిహారం బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్). బి.పి. మండల్ సామాజిక న్యాయం, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సాధికారత కోసం చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. ఆయన మండల్ కమిషన్‌కు అధ్యక్షత వహించి, భారతదేశంలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా బీచ్ నాయకులు మాట్లాడుతూ మండల్ డే సందర్భంగా వెనుకబడిన తరగతులకు రిజిస్ట్రేషన్ కల్పనకు కృషి చేసిన బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) కి గజమాల తో ఘనంగా నివాళ్లు అర్పించిన వంకీపురం పవన్(ప్రధాన కార్యదర్శి)బి సి ఎంప్లాయిస్ ఫెడరేషన్. కొంత మంది సాధించిన చిన్నచిన్న విజయాలకే ఎంతో పొంగిపోతుంటారు. కొందరు ఎన్నో విజయ సౌధాలను అధిరోహించినా సాదాసీదా జీవితం గడుపుతుంటారు. అలాంటి వారు ప్రభావశీల,కాలాతీత వ్యక్తులుగా,చారిత్రక పురుషులుగా చరిత్రలో నిలిచిపోతారు. ఈ కోవకు చెందిన మణిహారం బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్). బి.పి. మండల్ సామాజిక న్యాయం, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సాధికారత కోసం చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. ఆయన మండల్ కమిషన్‌కు అధ్యక్షత వహించి, భారతదేశంలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. స్వాతంత్రం వచ్చిన 43 సంవత్సరాల తర్వాత అనేకమంది పోరాటాలు ఫలితంగా బీపీ మండల్ కృషి వల్ల 1990 ఆగస్టు 7వ తారీఖున మండల కమిషన్ రిపోర్ట్ ని ఆనాటి కేంద్ర ప్రభుత్వంలోని ప్రధానమంత్రిగా ఉన్న శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ ఆమోదింప చేశారు. ఆ మండల కమిషన్ రిపోర్ట్ వల్ల కేంద్ర ప్రభుత్వ విద్య ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు వెనుకబడిన తరగతుల వారికి వచ్చాయి. ఫలితంగా దేశములోని వెనుకబడిన తరగతులకు చెందిన వర్గాల వారి జీవితాలలో వెలుగులు విరిజిల్లేనాయి. కావున " ఆగష్టు 7 ను " మండల్ డే " గా జరుపుకుంటున్న సందర్భంగా బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) కి గజమాల తో ఘనంగా నివాళ్లు అర్పించిన బి సి నాయకులు వంకీపురం పవన్. ఈ కార్యక్రమం లో టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్,కేశవులు, దేవరాజులు,తిరుమల కళ్యాణకట్ట అధ్యక్షులు కొప్పర్తి శివ,గుణశేఖర్, భాను ప్రకాష్,వెంకటేష్,శ్రీనివాసులు, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన నిస్సార్ అహమ్మద్...



మదనపల్లె, ఆగష్టు 7,మనం న్యూస్.మదనపల్లె మండలం వలసపల్లి పంచాయతీ నవోదయ కాలనీ కి చెందిన వైసిపి నాయకుడు జయచంద్ర నాయుడు కుమార్తె జ్యోతి వివాహ వేడుకలకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరైనారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హజరైన సన్నిహితులు, శ్రేయోభిలాషులతో నిస్సార్ అహమ్మద్ ముచ్చటించారు. మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తోపాటు రాజేంద్ర నాయుడు, నాగరాజు రెడ్డి, సురేంద్ర రెడ్డి, యూనస్, మహేష్, మిలటరీ మల్లికార్జున, శంకర్ నాయక్, ఇర్ఫాన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు. నరసింహులు ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరైన నిస్సార్ అహమ్మద్ మదనపల్లె మండలం కొండమర్రిపల్లి పంచాయతీ టిఎస్ఆర్ కాలనీలో సుబ్బయ్య, గంగులప్ప నూతన గృహ ప్రవేశానికి మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ఇస్మాయిల్, మునిశేఖర్, చరణ్, రేవతి, నర్సింహులు, మహేష్, ఆవుల మల్లికార్జున, చిన్న, శ్రీకాంత్, మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో డిఆర్డిఏ పీడీలు



చౌడేపల్లి ఆగస్టు 7 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను డిఆర్డిఏ పీడీలు శ్రీదేవి శ్రీనివాస్ లు దర్శించుకున్నారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు మెమొంటోలు అందించారు ఏపీఎంలు సుబ్రహ్మణ్యం మధు సీసీలు సుగుణ నాగరత్న శ్రీనివాసులు రమేష్ ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు

## పీడీల మండల సుడిగాలి పర్యటన



చౌడేపల్లి ఆగస్టు 7 మనం న్యూస్: డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై విజయనగరం డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాస్ అధ్యయనం చేయడంలో భాగంగా గురువారం చిత్తూరు జిల్లాలో పర్యటించారు ఆయనతోపాటు చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి అధికారులు మండలంలో స్వయం సహాయక సంఘాలు చేపట్టిన కార్యక్రమాలపై అధ్యయనం చేశారు చాలా గ్రామంలో పంచలోహ విగ్రహాల తయారీ అదేవిధంగా షికారి పాలెం లో ప్లాస్టిక్ ఉపయోగించి బొమ్మల తయారీ వీటితోపాటు ఖాన్ సాబ్ మెట్టలో బిస్కెట్ల తయారీపై అధ్యయనం చేశారు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సహించే విధంగా చేయూతనిస్తోందన్నారు ఇందులో భాగంగా మండలంలో పర్యటించినట్లు పీడీలు శ్రీనివాస్ శ్రీదేవులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం సిసిలు సుగుణ నాగరత్న రమేష్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు

## ఆగస్టు 9న గరుడ సేవ ట్రయల్ రన్



తిరుమల, ఆగస్ట్ 7,మనం న్యూస్:పవిత్రమైన శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 9న తిరుమలలో గరుడ సేవ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ మలయప్ప స్వామివారు గరుడ వాహనంపై ఆలయ ప్రాంగణంలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ గరుడ సేవ శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో నిర్వహించే గరుడ సేవకు ముందు జరుగుతున్నందున, టీటీడీ ఈ గరుడ సేవను ట్రయల్ రన్‌గా నిర్వహించనుంది.

## హార్సిలీహిల్స్ టోల్ గేటు వద్దు విస్తృత తనిఖీలు

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు**

**బి.కొత్తకోట సీఐ జీవన్ గంగానాథ్ బాబు హెచ్చరిక**




బి.కొత్తకోట జులై 7 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్,మదనపల్లె డీఎస్పీ మహేంద్ర మరియు బి.కోతకోట సీఐ జీవన్ గంగనాథ్ బాబు ముగ్గురు ఎస్.ఐలతో కలిసి హార్సిలీహిల్స్ టోల్ గేటు వద్ద నుండి హార్సిలీహిల్స్ కొండపైన మొత్తాన్ని పరిశీలించి విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హార్సిలీహిల్స్ పరిసరాలు మొత్తం సీసీ కెమెరాలు పరిధిలో ఉంటుందన్నారు. హార్సిలీహిల్స్ కొండపైన ఎక్కడ గాని ఓపెన్ డ్రింకింగ్ చేయకూడదని,హెూటల్స్,రిసార్ట్స్ మరియు లాడ్జిల వద్ద కూడా ఓపెన్ డ్రింకింగ్ చేయకూడదని,చేసిన యెడల ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై మరియు సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడునన్నారు. గాలి బండ వద్ద రాత్రి గంటల తరువాత ఎవ్వరికి అనుమతి లేదని,గాలిబండ వద్ద ఓపెన్ డ్రింకింగ్ ఎట్టి పరిస్థితిలోన అనుమతి లేదు బర్త్ డే పార్టీలు నిషేధం చేయడమైంది. పోలిస్ వారు రాత్రి సమయలాలో గస్తి తిరుగుతారని,హార్సిలీహిల్స్ కొండ అంతనూ డ్రోన్ కెమెరా పర్యవేక్షణలో వుంటుందన్నారు. డ్రాగన్ లైట్స్,బెల్ హేల్లర్స్ ఉపయోగించి పర్యవేక్షనలో వుంటుందన్నారు. హార్సిలీహిల్స్ కొండపైకి వెళ్ళే వారు ఇద్దరు తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించాలన్నారు. హార్సిలీహిల్స్ కొండపైకి వెళ్లి మద్యం సేవించి వాహనాలు నడుపరాదని,మైనర్లకి హార్సిలీహిల్స్ కొండపైకి అనుమతి లేదు,అలా వచ్చినచో వారి తల్లి తండ్రులపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటింటా ధ్యానం



శ్రీకాళహస్తి, ఆగస్టు 7, మనం న్యూస్:వెంకటగిరి పిరమిడ్ స్పిరుచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటింటా ధ్యానం 107వ రోజు సామూహిక ధ్యానం,సజ్జన సాంగత్యం కార్యక్రమం పిరమిడ్ మాస్టర్ చెరుకూరు శివబాబు నివాసంలో ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పిరమిడ్ మాస్టర్,బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు,ధ్యాన గురువుగా, ధ్యానంపట్ల అవగాహన పెంచుతూ చక్కని సందేశాన్ని ఇచ్చిన డాక్టర్ చంద్రప్పకు కృతజ్ఞతలు తెలియజేశారు, మరెన్నో కార్యక్రమాలకు విచ్చేసి మార్గదర్శకులుగా నిలవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులు కోరారు.